## ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-3 5, నవంబరు, 2014

ఈ నెల 9న ఉప్పల్‌లో భారత -శ్రీలంక జట్ల మధ్య జరిగే మూడవ అంతర్జాతీయ వన్‌డే క్రికెట్ మ్యాచ్‌కు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. రెండు జట్ల సభ్యులను ముఖ్యమంత్రికి పరిచయం చేస్తారు.

---------------------------------------------------

## ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-4 5, నవంబరు, 2014

మహరాష్ట్ర గవర్నర్‌గా నియామకం అయిన సిహెచ్. విద్యాసాగర్‌రావుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఈ నెల 9న గౌరవ సత్కారం ఏర్పాటు చేస్తున్నారు. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొనే ఈ కార్యక్రమం జల విహార్‌లో మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభం అవుతుంది. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులు, మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, తెలంగాణలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను ఈ కార్యక్రమానికి ప్రభుత్వం ఆహ్వానిస్తుంది.

---------------------------------------------

సిపిఆర్ఓ టు సిఎం

ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-5 5, నవంబరు, 2014

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్‌గా సీనియర్ ఐఎఎస్ అధికారి వెంకమోల్ల నాగిరెడ్డిని ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు విడుదలయ్యాయి. 1984 బ్యాచ్‌కు చెందిన నాగిరెడ్డి ప్రిన్సిపల్ సెక్రటరీ హోదాలో ప్రస్తుతం ఆర్థిక శాఖ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. మెదక్ జిల్లా పుల్కల్ మండలం పెద్దారెడ్డిపేటకు చెందిన నాగిరెడ్డి రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శిగా 5 సంవత్సరాల పాటు పదవిలో కొనసాగుతారు.

---

సిపిఆర్ఓ టు సిఎం